# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745



సంపుటి : 01 | సంచిక : 327 | వరంగల్ | గురువారం, 08 అక్టోబర్ 2026 | పేజీలు : 02





# వరంగల్‌లో ఇండియా కూటమి ర్యాలీ

■ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాడాలి కాంగ్రెస్ నాయకులు

**పాలకుర్తి వాణి, వరంగల్ :** వరంగల్ "సేవ్ డెమోక్రసీ వీక్ ఓటు బచ్చ - దేశ బచ్చ " కార్యక్రమంలో భాగంగా ఇండియా కూటమి ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన ర్యాలీలో ఎమ్మెల్యే రేవురి ప్రకాష్ రెడ్డి, కేఆర్ నాగరాజు, కూడా చైర్మన్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా అధ్యక్షులు ఆయుబ్ ఖాన్ లతో కలసి పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి , టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. పోచమ్మైదాన్ నుంచి వరంగల్ అంబేద్కర్ విగ్రహం వరకు ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ విలువలను కాపాడుకోవాల్సిన అవసరాన్ని ప్రజలకు వివరించారు. అనంతరం వరంగల్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్ రెడ్డి, కె.ఆర్.




నాగరాజు, కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (KUDA) చైర్మన్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆయూబ్ ఖాన్ తదితరులతో కలిసి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.









# బీఆర్‌ఎస్ అభ్యర్థికి అండగా నిలవాలి

■ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**పాలకుర్తి వాణి, జనగామ :** పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికి అండగా నిలవాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.జనగామ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పట్టభద్రుల ఓటర్ నమోదు ప్రక్రియపై సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు,జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య,రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి ,పార్టీ నాయకులు, కార్యకర్తలు, పట్టభద్రుల విభాగం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కలిగిన ప్రతి పట్టభద్రుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని నాయకులు పిలుపునిచ్చారు.పట్టభద్రుల సమస్యలపై నిరంతరం పోరాడే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి అండగా నిలవాలని, ఓటర్ నమోదు ప్రక్రియను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులు సూచించారూ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి,బబ్బూరి శ్రీకాంత్ గౌడ్, గాంధీ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# అన్నపూర్ణ రైస్ మిల్లు పై కమీషనర్ కు ఫిర్యాదు

■ పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహసీల్దార్ మాచన రఘునందన్



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** కోట్ల రూపాయల ధాన్యం మాయం చేసిన ఉదంతం లో.. మిల్లర్ పై కేసు నమోదు విషయాన్ని పౌర సరఫరాల శాఖ కమీషనర్ కు వివరించినట్టు పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాశిల్దార్ మాచన రఘునందన్ స్పష్టం చేశారు. రాష్ట వ్యాప్తంగా పలు రైస్ మిల్లు ల్లో అక్రమాలు వెలుగుచూస్తున్న క్రమం లో పౌర సరఫరాల శాఖ డిప్యూటీ తాశిల్దార్ లకు హైద్రాబాద్ లో శిక్షణ నిర్వహిస్తున్నారు.ఈ శిక్షణ కార్యక్రమానికి మాచన రఘునందన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రఘునందన్ పాలకుర్తి వాణి కి ఫోన్ లో పలు విషయాలను వెల్లడించారు. అన్నపూర్ణ రైస్ మిల్లు విషయం లో కేసు నమోదు చేసి,మిల్లర్ ను అరెస్టు చేయాల్సిందిగా ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు చేశామని చెప్పారు.ఐతే ఈ క్రమం లో నే పోలీసు కేసు దర్యాప్తు లో ఉండగానే.. మిల్లు లో ఉన్న మిగతా స్టాక్ సైతం మాయం కాకుండా పాలకుర్తి సి ఐ కి,వరంగల్ పోలీసు కమిషనర్ ను కూడా కోరినట్టు రఘునందన్ తెలిపారు.ఈ కేసులో సాధ్యమైనంత త్వరలోనే పోలీసు కేసు లో పురోగతి సాధ్యమయ్యే అవకాశం ఉందని రఘునందన్ ఆశా భావం వ్యక్తం చేశారు.





# ఎమ్మెల్యే ఆత్మీయత పలకరింపు

## చాయ్ బలేగా ఉంది

**పాలకుర్తి వాణి, రాయపర్తి :** సాధారణ వ్యక్తిగా, అందరితో కలిమిడితో ఆత్మీయతగా పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి కార్యకర్తలతో ముచ్చటించారు.రాయపర్తిలో బుధవారం. వరంగల్ జిల్లా కేంద్రంలో పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వెళ్తున్న సందర్భంగా మార్గమధ్యలో రాయపర్తి మండల కేంద్రంలో పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి కాసేపు కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కృష్ణ నిర్వహిస్తున్న టీ షాప్‌లో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి టీ తాగుతూ ఆత్మీయంగా ముచ్చటించారు. స్థానిక నాయకులు, కార్యకర్తలతో నియోజకవర్గ రాజకీయాలు, ప్రజా సమస్యలు, పార్టీ కార్యక్రమాలపై చర్చించారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సాధారణంగా కార్యకర్తలతో కలిసిమెలిసి ఉండటాన్ని నాయకులు, కార్యకర్తలు అభినందించారు.



# గౌడ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

**పాలకుర్తి వాణి, జనగామ :** ప్రభుత్వ పాఠశాలల్లో చదివి అత్యధిక మార్కులు సాధించి విద్యలో ప్రతిభ కనబరిచిన గౌడ విద్యార్థులను ప్రోత్సహించేందుకు జనగామ కౌండిన్య పరపతి సంఘం ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలు అందించనున్నట్లు సంఘం అధ్యక్షుడు కుర్రెముల యాదగిరి గౌడ్ తెలిపారు.సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల వారీగా నగదు పారితోషికాలను అందజేయనున్నట్లు పేర్కొన్నారు. జనగామ జిల్లాలో 2026 మార్చి నెలలో పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులైన గౌడ విద్యార్థులు తమ మార్కుల మెమో జిరాక్స్ కాపీని ఈ నెల 10వ తేదీలోపు 98482 62702 నంబర్‌కు వాట్సాప్ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి అంబటి రాజయ్య గౌడ్, కోశాధికారి దూడల రమేష్ గౌడ్, అవార్డు కమిటీ సభ్యులు వగలబోయిన విజయ్ కుమార్ గౌడ్, , మాచర్ల ప్రభాకర్ గౌడ్ లు పాల్గొన్నారు.

# నేడు మండల సభ

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రతి 45 రోజులకు నిర్వహించే మండల పరిషత్ సర్వసభ్య సమావేశం 8 న గురువారం మధ్యాహ్నం 2:00 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో వేదవతి తెలిపారు .సమావేశమునకు మండలము లోని అన్ని గ్రామాల సర్పంచులు, అన్ని శాఖలకు సంబంధిచిన అధికారులు అన్ని గ్రామ పంచాయితీ కార్యదర్శులు హాజరు కావాలని కోరారు.

# బీజేవైఎం మండల అధ్యక్షుడిగా వినయ్ కుమార్ గౌడ్



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) పాలకుర్తి మండల అధ్యక్షునిగా చెన్నూర్ గ్రామానికి చెందిన తండా వినయ్ కుమార్ గౌడ్ నియమితులయ్యారు. గతంలో బీజేవైఎం సోషల్ మీడియా కన్వీనర్ గా పనిచేసిన అధ్యక్ష బాధ్యతలు అప్పగించడంపై కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వినయ్ కుమార్ మాట్లాడుతూ పార్టీ నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను.తన నియామకానికి సహకరించిన బిజెపి జనగాం జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్, బిజెవైఎం జనగాం జిల్లా అధ్యక్షుడు హరీష్, రాష్ట్ర నాయకులు లేగ రామ్మోహన్ రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు దొంగరి మహేందర్, పాలకుర్తి మండల అధ్యక్షులు మారం రవికుమార్, మాజీ మండల అధ్యక్షుడుకమ్మగాని శ్రీకాంత్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శులు వేల్పుల దేవరాజ్, పెనుగొండ సోమేశ్వర్ లకు వినయ్ కృతజ్ఞతలు తెలిపారు.

# రేషన్ డీలర్ల సభ్యత్వానికి శ్రీకారం

- **త్వరలో గౌరవ వేతనం కొరకు ఉద్యమాలు**
- **రాష్ట్ర అధ్యక్షులు రమేష్ బాబు**

**పాలకుర్తి వాణి, హనుమకొండ :** రేషన్ డీలర్ల సభ్యత్వ నమోదు ప్రక్రియలో అన్ని జిల్లాలలో పూర్తిచేసి రాష్ట్ర అధ్యక్ష ఎన్నికలకు ముందుకు వెళుతున్నట్టు రాష్ట్ర అధ్యక్షులు బత్తుల రమేష్ బాబు పేర్కొన్నారు. హనమకొండ జిల్లా కార్యవర్గ సమావేశం హసన్ పర్తి కేంద్రం ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి పక్షన్ హాల్ లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా రాష్ట అధ్యక్షులు బత్తుల రమేష్ బాబు అధ్యక్షతన నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి చిలగాని మోహన్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యామల మల్లయ్య, జిల్లా కోశాధికారి తోట సమ్మయ్య, జిల్లా ఉపాధ్యక్షులు పోతరాజు రమేష్, బత్తుల మహేష్, కొలిపాక రాజసంబయ్య, ఎదుల పురం వెంకటేశ్వర్లు, ప్రేమ్ రావు గారు జనగాం రాజ్యలక్ష్మి, విజయపాల్, ఏలియా శ్రీనివాసరావు, కమలాపూర్,మండల అధ్యక్షులు, జిల్లా ఉపాధ్యక్షులు నిర్మలా బాబు, ఐనవోలు మండల అధ్యక్షుడు జిల్లా ఉపాధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి రుబెన్, ఆంజనేయులు, శ్యామ్, సర్వేషం, నడికూడ మండల అధ్యక్షుడు జిల్లా ఉపాధ్యక్షుడు జిల్లా ప్రచారకార్యదర్శి వంగరి వాణి, రామరాజు, ఆత్మకూరు మండలం అధ్యక్షులు జిల్లా సహాయ కార్యదర్శిలు నామిండ్ల రమేష్, పప్పుల అశోక్, రేమిడి రాజిరెడ్డి, మహేశ్వరం గౌరీ శంకర్, పప్పుల రామకృష్ణ, వై సదయ్య, రవీందర్ గౌడ్, శోభ ప్రతాప్, వీరస్వామి, కాజీపేట మండల అధ్యక్షుడు జిల్లా సహాయ కార్యదర్శి ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు రవి, ప్రధానకార్యదర్శి సమ్మయ్య, కమలాపూర్ ప్రధాన కార్యదర్శి మాట్ల కుమారస్వామి, వేలేరు మండల అధ్యక్షుడు రాఘవేంద్ర, ప్రధాన కార్యదర్శి మండల ప్రభాకర్, భీమదేవరపల్లి మండల అధ్యక్షుడు ఎండి చాందుపాష, ప్రధాన కార్యదర్శి గాజుల సతీష్, దామెర మండల అధ్యక్షుడు సాదిరం పోచయ్య, శ్యాంపేట్ మండల అధ్యక్షుడు చెక్క రమ్య శ్రీధర్, ప్రధాన కార్యదర్శి ఎండి అల్లావుద్దీన్, కోగిలా దిలీప్, డీలర్స్ హాజరయ్యారు. మాడలలా సమస్యలగుర్చి సభ్యత్వాల నమోదు హమాలీ రేటు బియ్యం కాంటా గౌరవ వేతనం కమిషన్ గూర్చి చర్చించారు. సందర్భంగా రాష్ట, జిల్లా అధ్యక్షుడు బత్తుల రమేష్ బాబు మాట్లాడుతూ అన్ని జిల్లాలో సభ్యత్వాలు నమోదు చేసుకొని, రాష్ట ఎలక్షన్ కు వెళ్తున్నట్టు చెప్పారు. ప్రతి డీలర్ ఓటు వేసి రాష్ట అధ్యక్షుణ్ని ఎన్నుకోవాలి అన్నారు. అతి త్వరలో గౌరవం వేతనం కోసం ఉద్యమాలు నిర్వహిస్తామని, ప్రతి ఒక్క డీలర్ సహకరించాలని కోరారు.



# సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ అధ్యక్షుడిగా వరుణ్ బాబు



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమితి మండల అధ్యక్షుడిగా మండలంలోని కొండాపురం గ్రామానికి చెందిన గడ్డం వరుణ్ బాబును నియమించినట్లు రాష్ట్ర కార్యదర్శి గోపాల్ దాస్ ఉపేందర్ తెలిపారు. బుధవారం గడ్డం వరుణ్ బాబుకు పాలకుర్తి మండల సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమితి మండల అధ్యక్షుడిగా బాధ్యతలను అప్పగిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వరుణ్ బాబు మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి పట్టుకోమ్మ ఆయిన సమాచార హక్కు చట్టాన్ని పరిరక్షించేందుకు శాయ శక్తుల కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. మండల అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన గోపాల్ దాస్ ఉపేందర్, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# 9న సోమేశ్వర ఆలయంలో హుండీ లెక్కింపు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగాం జిల్లా పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఈనెల 9న శుక్రవారం ఉదయం 10:30 గంటలకు హుండీ లెక్కింపు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో భాగం లక్ష్మీ ప్రసన్న తెలిపారు. దేవదాయ ధర్మాదాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో ఆలయంలోని కళ్యాణ మండపంలో హుండీ లెక్కింపు నిర్వహించనున్నట్లు ఈవో తెలిపారు.



Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341